కర్రెగుట్టల్లో ఎన్‌కౌంటర్ మెయిన్‌లో..

నాలుగు ఏండ్ల తర్వాత చింతపల్లికి చుట్టాలు సెంటర్ స్ప్రెడ్

కళ తప్పిన ప్రకృతి వనాలు..! 2లో

అభివృద్ధికి ఆమడ దూరంలో జలగం వెంగళరావు పార్క్ 6లో



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్తంభాద్రి భద్రాద్రి

శుక్రవారం | 20 | ఫిబ్రవరి | 2026 పేజీలు : 8





































# కళ తప్పిన ప్రకృతి వనాలు..!




**-కెసిఆర్ సర్కారులో ఊరికొకటి చొప్పున ఏర్పాటు**
**-ప్రభుత్వం మారడంతో పట్టింపు కరువు**
**-ప్రజాధనం వృథా పర్యవేక్షణ గాలికి..**





**ప్రజాపక్షం/జూలూరుపాడు:** ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలనే ఉద్దేశంతో పల్లెలో గత ప్రభుత్వం ప్రకృతి వనాలు ఏర్పాటు చేసింది. కానీ క్షేత్రస్థాయిలో పల్లె, ప్రకృతి వనాల పరిస్థితి అధ్వానంగా కనిపిస్తోంది. సరైన నిర్వహణ, అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రకృతి వనాలు ఏడారిని తలపిస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో 24 గ్రామ పంచా యితీలు ఉండగా ప్రతి గ్రామపంచాయతీలో ఉన్న పల్లె పకృతి వనాలు కళ తప్పిన పల్లె ప్రకృతి వనాలుగా మిగిలిపోయాయి. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం, పచ్చదనాన్ని కల్పించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం పల్లెల్లో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసింది. వాటి నిర్మాణానికి లక్షలు ఖర్చు చేసింది. మొక్కలు నాటి సంరక్షణ చర్యలు చేపట్టింది. కానీ నేడు కాంగ్రెస్ హయాంలో క్షత్రస్థాయిలో పల్లెల్లో ప్రకృతి వనాల పరిస్థితి అధ్వానంగా మారింది. లక్షలు ఖర్చుచేసి నిర్మించిన పల్లె పకృతి వనాలు వృథగా వది లేశారు.

### గ్రామాల్లో కరువైన ఆహ్లాదం...
### పట్టించుకోని అధికారులు...

బీఆర్ఎస్ ప్రభుత్వం పల్లెల్లో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసింది. సరైన నిర్వహణ, అధి కారుల పర్యవేక్షణ లేక పల్లె ప్రకృతి వనాలు నేడు ఎడారిలా మారాయి. మొక్కలు దెబ్బ తినకుండా కంచెలు, బోర్డులు ఏర్పాటు చేశారు. తప్పా సంరక్షణకోసం నీరు పోయడం విస్మరించారు. కనీసం ఎండిపో యిన మొక్కల స్థానంలో వేరే మొక్కలు నాటకపోవడంపై ఆరోపణలు వెల్లు వెత్తుతు న్నాయి.

### కేసిఆర్ సర్కారులో ఊరికొకటి చొప్పున ఏర్పాటు..

భద్రాద్రికొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలోని 28 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ప్రతి గ్రామంలో పల్లె పకృతి వనాలు ఏర్పాటు చేశారు. లక్షలు ఖర్చుచేసి పల్లెప్రకృతి వనాలు ఏర్పాటు చేసినప్పటికీ అధికారులు నిర్వహణను గాలికి వదిలేశారు. కొన్ని పల్లెప్రకృతి వనాల్లో చుట్టూ వేసిన కంచెలు పోల్లు విరగకొట్టడంతో పశువులు, మేకలు సంచరిస్తున్నాయి. మరికొన్ని పల్లె ప్రకృతి వనాల్లో మొక్కలకు నీరు అందక ఎండిపోయాయి. పల్లె ప్రకృతి వనాలను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసు కుంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పంచాయ తీలకు అందించిన ట్రాక్టర్లు, నీటి ట్యాంకర్లు నిరుపయోగంగా మారాయి. కొన్ని గ్రామాల్లో ట్రాక్టర్లకు డీజిల్ కొరత ఉండటంతో ట్యాంకర్లు మూలనపడేశారు. ఇప్పటికైనా జిల్లా, మండల అధికారులు చొరవ తీసుకొని పల్లెప్రకృతి వనా లపై దృష్టి సారించాలని జూలూరుపాడు మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పట్టణంలో హిందూ సామ్రాజ్య స్థాపకుడు, మహావీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను గురు వారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ యువత, శివాజీ సేన బాధ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలకు ఉత్సాహాన్ని అందించారు. జయంతి సందర్భంగా ముందుగా పట్ట ణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. శివాజీ మహారాజ్ చిత్రాలు, కాషాయ జెండాలతో అలంకరించిన వాహనాలతో ర్యాలీ ఉత్సాహభరి తంగా సాగింది. "ఛత్రపతి శివాజీ మహారాజ్ కి జై" నినాదాలతో సత్తు పల్లి పట్టణం మారుమోగింది. ప్రధాన వీధుల మీదుగా సాగిన ర్యాలీ ప్రజల్లో దేశభక్తి, ధైర్యం, స్వాభిమానం పట్ల అవగాహన పెంచింది.అనంతరం బోసు బొమ్మ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ చిత్రపటానికి శివాజీ సేన బాధ్యులు పాలాభిషేకం నిర్వహిం చారు. పుష్పాంజలి ఘటించి మహారాజ్ సేవలను స్మరించుకున్నారు.

# సామాన్యుల విజయగాథ







**ప్రజాపక్షం/సత్తుపల్లి:** నిన్నటిదాకా కారు డ్రైవర్‌గా, గ్యాస్ డెలివరీ బాయ్‌గా జీవనం సాగించిన షేక్ హకీమ్, మున్సిపాలిటీలో పంప్ ఆపరేటర్‌గా పనిచేసిన జగన్నాథం శ్రీనులు, ఇద్దరూ ఈరోజు ప్రజాప్రతినిధులుగా కౌన్సిలర్ పీఠంపై కూర్చున్నారు. ఇది కేవలం వ్యక్తిగత విజయం కాదు, సామాజిక మార్పుకు సంకేతమంటున్నారు రాజకీయ విశ్లేష కులు. వీరి గెలుపు వెనుక ప్రజల నమ్మకం ఎంత ఉందని, అంతే స్థాయిలో సత్తుపల్లి ఎమ్మెల్యే దంపతులు డా. మట్టా రాగమయి దయానంద్ చేసిన ప్రోత్సాహం కూడా అంతే ఉందంటున్నారు మండల ప్రజలు. రాజకీయ రంగం సంపన్నులు, పెద్ద కుటుంబాల వారికే పరిమితమన్న భావనను వీరి కృషి చెరిపేసిందని, సామాన్యుల్ని ముందుకు నడిపిస్తూ ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్ద డంలో వీరి పాత్ర రాబోయో రోజుల్లో కీల కంగా మారుతుంది. ప్రజాస్వామ్యంలో అధికారం డబ్బుకి కాదు, నమ్మకానికి చెందిందని హకీమ్, శ్రీనులు నిరూపిం చారు. తమ కష్టపడి సంపాదించిన జీవన అనుభవంతో ప్రజల సమస్యలను దగ్గరగా చూసిన వీరు ఓటర్లలో నమ్మకాన్ని కలిగిం చారు. అందుకే ఓటర్లు వారిపై విశ్వాసం ఉంచి వీరిని వారికి నాయకులుగా ఎన్నుకు న్నారు. వీరిరువురి విజయం నేటి యువ తకు మార్గదర్శంగా మారాలని, రాజకీ యాల్లో ప్రవేశించాలంటే పెద్ద నేపథ్యం అవ సరం లేదని, సేవా భావం ఉంటే ప్రజలే నాయకత్వాన్ని అప్పగిస్తారని జగన్నాదం శ్రీను, షేక్ హకీంలు నిరూపించారు.

## తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం గొల్లపూడి గ్రామ సర్పంచ్ మేడూరు రామారావు వేసవి కాలం వస్తున్న నేపద్యంలో త్రాగునీటికి ఇబ్బంది కలగకుండా గ్రామంలో నీటి సరఫరా జరిగేందుకు ముందస్తుగా చర్యలు చేపట్టారు. గ్రామంలో ఉన్న చేతి పంపులు రిపేరు చేయడంతో పాటు గ్రామంలోని మోటార్ పర ద్వారా నీటి సమస్యను కూడా ఎక్కడ ఇబ్బంది కలగకుండా ఉండేందుకు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా మేడూరి రామారావు మాట్లాడుతూ త్రాగునీటి సమస్య లేకుండా చేయడమే ధ్యేయం అని, ప్రతి ఒక్కరికి త్రాగునీరు అందేవిధంగా గారమంలో ముందస్తుగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అందులో భాగంగా చేతిపంపులు రిపేర్ చేపిస్తున్నాం. ప్రజలు కూడా నీటిని పొదుపుగా వాడుకోవాలి. ఎక్కడ నీటిని వృధా చేయవద్దని రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వైస్‌చైర్మన్ సంతోష్‌కు సన్మానం



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్‌ను కిరాణా సంఘం ఆద్వర్యంలో స్థానిక వాసవి కళ్యాణ మండపం నందు బుధవారం రాత్రి ఘనంగా సన్మానించారు. వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ముఖ్య అతిధిగా పాల్గొని సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కిరాణా కుటుంబ సభ్యుడైన కట్ల సంతోష్‌కు కాంగ్రెస్ పార్టీ మంచి అవకాశాన్ని కల్పించిందని , దీని ద్వారా తన రాజకీయ ఎదుగుదలకు ఈ వైస్ చైర్మన్ పదవి ఉపయోగపడుతుందని, వైరా పట్టణ ప్రజల అవసరాలను తీరుస్తూ మంచి పరిపాలన అందించాలని వారు ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కిరాణా సంఘం సభ్యులు వనమా మల్లికార్జునరావు, దారా జగన్మోమన్‌రావు, దారా కృష్ణారావు, గజ్జల కృష్ణ, తెల్లాకుల శ్రీనివాసరావు, వనమా వెంకటేష్, వజినేపల్లి కోటేశ్వరరావు, పద్మనాభ సత్యనారాయణ, రాయపూడి నారాయణ, కేశా రామారావు, ఎల్‌కెడి.బాబు, తడికమళ్ల శ్రీను, రాయపూడి సత్యం, తెల్లాకుల సందీప్, సంకా శ్రీను, వేముల కిషోర్, దారా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మల్బరి పంట సాగు, పట్టు పురుగుల పెంపకంపై రైతులకు అవగాహన




**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలంఓలని రెబ్బవరం గ్రామంలో మల్బరి పంట సాగు, పట్టు పురుగుల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఎస్‌బి శాస్త్రవేత్త డాక్టర్ భువన హాజరై మల్బరి పంటను చేపట్టి పట్టు పురుగుల పెంపకం ద్వారా రైతులు అధిక ఆదాయం పొందే అవకాశాలు ఉన్నట్లు వివరించారు. సదస్సులో పట్టు పురుగుల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సాధారణంగా వచ్చే రోగాలు, వాటి నివారణ చర్యలపై రైతులకు సమగ్రంగా అవగాహన కల్పించారు. మరో శాస్త్రవేత్త డాక్టర్ రాఘవేంద్ర మాట్లాడుతూ మల్బరి తోటల నిర్వహణ, పట్టు పురుగుల పెంపకం విధానం, పట్టు గుళ్ళ తీతకు సంబంధించిన ముఖ్య సూచనలు రైతులకు తెలియజేశారు. ఖమ్మం పట్టు పరిశ్రమ ఉపసంచాలకులు ముత్యాలు మాట్లాడుతూ మల్బరి సాగు, పట్టు పురుగుల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రాయితీలు, సబ్సిడీ పథకాల వివరాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైరా ఉద్యానవన అధికారి ఆకుల వేణు, సహాయ పట్టు పరిశ్రమ అధికారులు కామేశ్వరరావు, దేవరాజు తదితరులు పాల్గొని రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు అందించారు.

## నేడు బాధ్యతలు చేపట్టనున్న చైర్‌పర్సన్, వైస్ చైర్మన్





**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్ నేడు బాధ్యతలు చేపట్టనున్నారు. అదేవిధంగా కౌన్సిలర్లు కూడా వారి బాధ్యతను చేపట్టనున్నారు. దానికి సంబంధించి మున్సిపాల్ కార్యాలయం నందు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. చైర్మన్ చాంబర్‌ను సుందరంగా తీర్చిదిద్దారు. ఈ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు చర్యలు చేపట్టారు.

## ఏసిపి సారంగపాణిని కలిసిన కట్ల సంతోష్



**ప్రజాపక్షం/వైరా:** వైరా ఏసిపి ఎస్. సారంగపాణిని ఏసిపి కార్యాలయంలో పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, వైరా మున్సిపాల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం కార్యాలయానికి వెళ్లిన వారు ఏసిపిని శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ కార్యకర్తలు కట్ల నాగరాజు, రేచర్ల నాగేశ్వరరావు, రాముడు, చెరుకూరి కిరణ్, వాసిరెడ్డి రమేష్, పోలూరు సైదులు, కట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.ఈ స ందర్భంగా వైరా మున్సిపాల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన కట్ల సంతోష్‌ను అభినందించారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం



## -కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీలో ఎమ్మెల్యే జారే

**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** అశ్వారావుపేట నియోజకవర్గంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే నా లక్ష్యమని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పేర్కొన్నారు. గురువారం అశ్వారావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య కుటుంబాల మహిళల వివాహ సమయంలో ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న కొన్ని పథకాలు ఆ కుటుంబాలకు అండగా నిలిస్తున్నాయన్నారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఏదో ఒక విధంగా లబ్ధి చేకూర్చటానికి నిరంతరం పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామకృష్ణ, మున్సిపల్ కమీషనర్ నాగరాజు, మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, వైస్‌చైర్మన్ జూపల్లి రమేష్‌బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, మండల నాయకులు, వివిధ గ్రామపంచాయతీల సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు తదితరుల పాల్గొన్నారు.

### సిసి రోడ్డుకు శంకుస్థాపన...

అశ్వారావుపేట మండల కేంద్రంలోని రింగ్ రోడ్డు సెంటర్ వద్ద రూ.90లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రింగ్ రోడ్డు సెంటర్‌లో తరచుగా ఎదురవుతున్న రహదారి సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించడమే ఈ పనులు ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. సిసి రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత వాహనదారులు, వ్యాపారులు, స్థానిక ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సదుపాయం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులను నాణ్యతగా చేపడుతున్నామని, మండల కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ జూపల్లి శశికళ, వైస్‌చైర్మన్ జూపల్లి రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన




**ప్రజాపక్షం/ మధిర :** సమాజంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు ఖమ్మం మానవహక్కులశాఖ ఆధ్వర్యంలో గురువారం మధిరలోని పిడిఎం కోర్టు ప్రాంగణంలో ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్జి దీప్తి వేముల హాజరై ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రచార కార్యక్రమాన్ని ప్రారం భించారు. బాల్య వివాహాల వల్ల కలిగే చట్టపరమైన, సామాజిక దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ఈ ప్రచార ర్యాలీలో మధిరకు చెందిన న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాలల హక్కుల పరిరక్షణలో ప్రతి పౌరుడి పాత్ర కీలకమని సందేశమిచ్చారు. సమాజం మొత్తం కలిసికట్టుగా ముందుకు వస్తేనే బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించవచ్చనని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.పుల్లారావు, సీనియర్ న్యాయవాదులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి కోటేశ్వరరావు, నంబూరి జనార్ధన్‌రావు, దిరిశాల జగన్మోహన్‌రావు, గంధం శ్రీనివాస్, సతీష్, వెంకట్రావు, కోట వెంకట్, రమేష్, తోట వెంకన్న పాల్గొన్నారు.

# తల్లాడకు చేరుకున్న స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం




**ప్రజాపక్షం/ తల్లాడ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహం తల్లాడ కేంద్రానికి గురువారం చేరుకుంది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు సరికొండ శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్లో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. సుమారు రూ.10లక్షల వ్యయంతో కాంస్య విగ్రహాన్ని తయారు చేశారు. ఈసందర్భంగా పార్టీ జిల్లా నాయకులు కేతినేని హరీష్ నాయకత్వంలో విగ్రహాన్ని తీసుకువచ్చి తల్లాడ కేంద్రంలో నెలకొల్పారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో విగ్రహాన్ని ప్రారంభం చేస్తామని తెలిపారు. రాజకీయాల్లో తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప మహోన్నత నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్మినేని రామయ్య, ధూపాటి భద్రరాజు, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, తల్లాడ మాజీ అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు, సురేష్, రాయల తిరుమలయ్య, నున్న రామారావు, మాజీ మండల కో ఆప్షన్ ఎండి. బాబు, పరుచూరి కృష్ణ, దగ్గుల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ 396వ జయంతి




**ప్రజాపక్షం/తల్లాడ :** తల్లాడ మండలంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతాపార్టీ తల్లాడల మండలశాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు చల్లా నాగులు అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా స్థానిక బాలభారతి కళాశాల విద్యార్థులకు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు సమీస్తున్న నేపథ్యంలో పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, స్కేల్స్ వంటి విద్యా సామాగ్రిని నాయకులు బహుమతిగా అందచేశారు. విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధి కోసం భాజపా ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని నాయకులు స్పష్టం చేశారు. శివాజీ మహారాజ్ తన జీవితాంతం హిందూ ధర్మ రక్షణ కోసం పోరాడిన మహాయోధుడని, పరిపాలనా దక్షతలో ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. ఆయన వీరత్వం, త్యాగం, ప్రజాహిత పాలన ఈ జగతి ఉన్నంత వరకు చిరస్మరణీయమని తెలిపారు. నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకుని దేశ భక్తిని ఆచరణలో పెట్టాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆపతి వెంకటరామారావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు గాదే కృష్ణారావు, మండల ప్రధాన కార్యదర్శులు రాయల రమేష్, పెరిక కిరణ్, నాయకులు సత్యనారాయణరెడ్డి, చౌడ నాగేశ్వరరావు, నరేంద్ర, బాబురావు, కటికి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మున్సిపల్ కౌన్సిలర్లకు సన్మానం

**ప్రజాపక్షం/ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పక్షాన ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించిన సిపిఐ కౌన్సిలర్లను శుక్రవారం సాయంత్రం 5గంటలకు సన్మానించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీలో దండి రంగారావు, మామిళ్ల శ్రీనాథ్‌రెడ్డి, దండి శ్రీజ విజయం సాధించగా వైరా మున్సిపాలిటీలో నల్లమోతు శైలజ విజయం సాధించిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తదితరులు హాజరుకానున్నట్లు సురేష్ తెలిపారు.

# సిపిఐ సీనియర్ సభ్యురాలు సుశీల మృతి



**ప్రజాపక్షం/ ఖమ్మం :** సిపిఐ సీనియర్ సభ్యురాలు ప్రజానాట్య మండలి కళాకారిణి పాలడుగు సుశీల (100) గురువారం మృతిచెందారు. సుశీల చిన్నతనం నుంచి ప్రజానాట్య మండలిలో పాటలు పాడేవారు. ప్రజానాట్య మండలి కార్యక్రమంలో విస్తృతంగా పాల్గొన్నారు. ఇటీవల సిపిఐ శత వసంతాల సందర్భంగా ఆమె పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించారు. ఆమె మృతి పట్ల సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోటు కళావతి, ఏపూరి లతాదేవి తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పోటు కళావతి , గిరిజన సమాఖ్య నాయకులు బోడా వీరన్న తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

# పిల్లలపట్ల శ్రద్ధ వహించండి

## తనికెళ్ల సర్పంచ్ గడల కళావతి



**ప్రజాపక్షం/కొణిజర్ల :** మండల పరిధిలోని తనికెళ్లలో గల అంగన్‌వాడీ కేంద్రాన్ని, ప్రాథమిక పాఠశాలలను గ్రామ సర్పంచ్ గడల కళావతి గురువారం సందర్శించారు. మధ్యాహ్నభోజన వంటలను పరిశీలించారు. మరుగుదొడ్లు పరిశీలించారు. విద్యార్థులకు ఉన్న సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కళావతి మాట్లాడుతు పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించాలని తెలిపారు. పిల్లలతో ముచ్చటించారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులను పాఠాలు అర్థమవుతున్నాలేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట సిపిఐ తనికెళ్ల గ్రామశాఖ కార్యదర్శి యాసా వెంకటేశ్వరరావు, యసా మురళీమోహన్, యాసా తులిశమ్మ, శ్రీదేవి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనంతోజు శైలజ, అంగన్‌వాడీ టీచర్లు పల్లని పిచ్చమ్మ, చల్లా ఝాన్సీరాణి, గడల కళావతి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మపాలెంలో పశువైద్య శిబిరం



**ప్రజాపక్షం/కొణిజర్ల :** మండల పరిధిలోని అమ్మపాలెంలో పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి పశువైద్యశిబిరాన్ని గురువారం గ్రామ సర్పంచ్ గాలిబ్‌పాషా ప్రారంబించారు. పశువైద్యశిబిరానికి రైతులు తీసుకువచ్చిన పశువులకు తనికెళ్ల పశువైద్యులు డాక్టర్ నాగమణి, వైద్యసేవలు అందించారు. చూడిపరీక్షలు, గర్భకోశవ్యాధులకు చికిత్సలు, దూడలకు విటమిన్‌ఏ ఇంజక్షన్‌లు, నత్తల నివారణకు నత్తలనివారణ మందులు తాగించడం జరిగింది. ఈసందర్భంగా సర్పంచ్ గాలిబ్‌పాషా మాట్లాడుతు పశువైద్యులు పశువులకు సంబందించిన మందులు ఎక్కువగా ప్రభుత్వంనుంచి తెప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు పంటలకు అతివృష్టి, అనావృష్టివలన తీవ్రంగా నష్టపోయారని పశువుల మందులు రైతులు కొనుగోలు చేసి వైద్యం చేయించుకోవాలంటే రైతులపై భారంపడుతుందని దీనిని దృష్టిలో పెట్టుకొని డాక్టర్లు ప్రభుత్వానికి సీజనల్ వ్యాధులు పరంగా అవసరమైన మందులకు ఇండెంట్ పెట్టి ప్రభుత్వం నుంచే మందులు వచ్చేవిధంగా కృషిచేయాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తనికెళ్ల పశువైద్య సిబ్బంది వెటర్నరీ అసిస్టెంట్ సలీం, ఆఫీస్ సబార్డినేటర్ నాగరాజు, గోపాలమిత్రులు గడల రామారావు, ఎస్‌కె సైదులు, గోపీనాథ్, నానయ్య, సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన సామినేని సుజాత



**ప్రజాపక్షం/ మధిర :** మధిర మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌గా సామినేని సుజాత పదవి బాధ్యతలు స్వీకరించారు. గురువారం మధిర మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చైర్‌పర్సన్‌గా సామినేని సుజాత, వైస్ చైర్మన్‌గా కోన ధనికుమార్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వార్డుల కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు సూరంశెటి కిషోర్‌బాబు, మిరియాల రమణగుప్తా, కౌన్సిలర్లు, పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో జలగం వెంగళరావు పార్క్..!






**-కోట్లు వెచ్చించినా కనిపించని ఫలితం**
**-అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిన పార్క్**
**-ప్రజల్లో తీవ్ర అసంతృప్తి**
**-నూతన మున్సిపల్ పాలకవర్గం పార్క్‌పై దృష్టిపెట్టాలంటున్న ప్రజలు**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణ శివార్లలో హైవేకు ఆనుకొని ఉన్న జలగం వెంగళరావు పార్క్ అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయలు వెచ్చించినప్పటికీ, నేడు నిర్లక్ష్యానికి గురైంది.ఈ పార్క్ కంటే పక్కనున్న శ్మశానం అందంగా కనిపిస్తుందంటున్నారు పట్టణ ప్రజలు, ప్రజా సంఘాలు. ప్రజలకు విశ్రాంతి, ఆహ్లాదం కలిగించే లక్ష్యంతో నిర్మించిన ఈ పార్క్ ప్రస్తుతం నిర్వీర్యంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్వర్గీయ జలగం వెంగళరావు పేరుతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ పార్క్ అభివృద్ధికి గత ప్రభుత్వంలో భారీగా నిధులు మంజూరు చేయబడ్డాయి. అయితే పనుల నాణ్యత, నిర్వహణ లోపాలు కారణంగా ఖర్చు చేసిన నిధులు గంగలో పోసిన పన్నీరు మాదిరిగానే మిగిలిపోయాయని ప్రజలు విమర్శిస్తున్నారు. వాకింగ్ ట్రాక్‌లు పాడైపోయాయిపార్క్‌లో ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్‌లు నిరుపయోగంగా మారాయి. గతంలో పిల్లలు, పెద్దలతో కళ,కళలాడిన పార్క్ నేడు కళావిహీనంగా మారిపోయి డంపింగ్ యార్డ్ లా మారిపోయింది.లైటింగ్ వ్యవస్థ నిలిచిపోయింది, అనేక లైట్లు పనిచేయకపోవడంతో, రాత్రి వేళ్ళలో ఈ పార్క్ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారుతుందని స్థానికులంటున్నారు. లక్షలు వెచ్చించి తెచ్చి నాటిన పూలు,పండ్ల మొక్కలతో పాటు ప్రజలకు అహ్లాదాన్ని పంచే పలు అందమైన మొక్కలు సైతం పర్యవేక్షణ లేక తనువు చాలించాయి.

### ప్రణాళికా లోపమా..? పర్యవేక్షణ లేకపోవడమా..?

కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చు చేసినప్పటికీ ఫలితాలు కనిపించకపోవడం పరిపాలన వైఫల్యానికి నిదర్శనమని ప్రజలు పేర్కొంటున్నారు.గత ప్రభుత్వంలో పార్క్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి ప్రారంభించినప్పటికీ సమగ్ర ప్రణాళిక లేకపోవడం, నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవటంతో పార్క్ అభివృద్ధి ముందుకు సాగలేదు. ఆ సమయంలో గేదెలు మేపేందుకు పార్క్ ను ఉపయోగించారు. దీంతో రూ.కోట్ల నిధులు పక్కదారి పట్టాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అదునాతన ఓపెన్ జిమ్ నిర్మాణం ఈ పార్క్ లో ఉండటంతో పాటు, చిన్నారులకు ఊయలలు, జారుడు బల్లాలు తదితర చిన్నారుల్లో సృజనాత్మకతను పెంపోదించే ఆట వస్తువులు ఇక్కడ ఉండేవని, నేడు అవన్ని తుప్పు పట్టి ఎందుకు పనికిరాకుండా పోయాయని వాటి కోసం లక్షలు వెచ్చించిన గత పాలకులు, వాటి సంరక్షణను గాలికొదిలేశారనే విమర్శలు లేకపోలేదు. ఉమ్మడి రాష్ట్రానికి సేవలందించి సత్తుపల్లి కీర్తి ప్రతిష్టలను ఆనాడు డిల్లీస్థాయిలో నిలిపిన స్వర్గీయ జలగం వెంగళరావు పేరుతో ఏర్పాటు చేసిన పార్క్ ఆయన స్వస్థలంగా చెప్పుకునే సత్తుపల్లిలో శిధిలావస్థకు చేరుకోవటం బాధను కలిగిస్తుందని పలువురు నాయకులంటున్నారు.

### నూతన పాలకవర్గంపై ప్రజల ఆశలు...

ప్రస్తుతం ఉన్న మున్సిపల్ పాలకవర్గం ఈ పార్క్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.సమగ్ర అభివృద్ధి ప్రణాళికపారదర్శక నిధుల వినియోగంనిరంతర నిర్వహణ వ్యవస్థఅమలు చేస్తేనే పార్క్ తిరిగి తన పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# మైనింగ్ మాయ

**- టిపి రశీదు లేకుండా అక్రమ రవాణా**
**- అనుమతి ట్రిప్పులు 125, తోలే ట్రిప్పులు 400**



**ప్రజాపక్షం/చర్ల :** మండలంలో గ్రావెల్ రవాణా పేరుతో భారీ అక్రమాలు చోటు చేసుకుంటున్నాయనే ఆరోపణలు వెల్లవెత్తుతున్నాయి. 2వేల మెట్రిక టన్నుల గ్రావెల్ కు మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ పరిమితికి మించి గ్రావెల్ తరలింపు కొనసాగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. టిపి వేబిల్స్ లేకుండా వారీలు తిరుగుతున్నట్లు ఆరోపణలు రావడంతో అక్రమ గ్రావెల్ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. తేగడ గ్రామానికి చెందిన శ్రీ వీరభద్ర మహిళా సాండ్ క్వారీ సొసైటీ అధ్యక్షురాలు అలవాల జ్యోతి 2000 మెట్రిక్ టన్నులకు తాత్కాలిక అనుమతులు పొందినట్లు సమాచారం. అధికారిక పత్రాల ప్రకారం ఆ అనుమతి జనవరి 3వ తేది నుండి మార్చి 3వ తేది వరకు మాత్రమే ఉంది. కాగా గ్రామస్తుల వాదన ప్రకారం గత నెల్లో మూడు రోజుల పాటు, ఈనెల్లో గత మూడు రోజుల నుండి రోజుకు ఏడు లారీ టిప్పర్లు గ్రావెల్ తరలిస్తున్నాయని, ఒక్కొక్క టిప్పరు పది టిప్పులు చొప్పున తరలిస్తున్నట్లు సమాచారం. అంటో రోజుకు 70 ట్రిప్పులు , ఆరు రోజుల పాటు 400 ట్రిప్పులు తరలించినట్లు సమాచారం. అంటే రెండు వేల మెట్రిక్ టన్నుల గ్రావెల్ అనుమతి తీసుకుని ఇప్పటికే పదివేల మెట్రిక్ టన్నుల గ్రావెల్‌ను తరలించడం ద్వారా ప్రభుత్వ ఆదాయానికి భారీ ఎత్తున గండి కొట్టారనే విమర్శలున్నాయి. బుధవారం కొందరు గ్రామస్తులు లారీలను అడ్డుకుని వే బిల్స్ చూపించాలంటూ లారీ డ్రైవర్లను కోరగా, తమకు ఎలాంటి వే బిల్స్ ఇవ్వలేదని వారు ఆ లారీ డ్రైవర్లు తెలిపినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. టిపిలో ఉండాల్సిన నిబంధనల ప్రకారం గ్రావెల్ రవాణా చేసే ప్రతీ లారీకి వేబిల్, లారీ నెంబర్, క్యూబిక్ మీటర్ల వివరాలు, డ్రైవర్ సంతకం, అధికారి క్యూఆర్ కోడ్ లేదా సీల్ ఖచ్చితంగా ఉండాలి. కానీ దురుద్దేశ పూర్వకంగా అక్రమ రవాణా చేపట్టినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మైన్స్ అండ్ మినరల్స్ డెవలప్మెంట్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్ 1957 సెక్షన్ 21 ప్రకారం పర్మిట్ కన్న అధిక మొత్తంలో గ్రావెల్ తరలించడం నేరం. కాబట్టి ఈ అక్రమ గ్రావెల్ వ్యవహారంపై కలెక్టర్, మైన్స్ అండ్ జియాలజీ అదికారులు సమగ్ర విచారణ జరిపిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పట్టు పురుగుల పెంపక కేంద్రాన్ని సందర్శించిన విద్యార్థులు

**ప్రజాపక్షం/ఎర్రుపాలెం :** మీనవోలు శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ విద్యార్థులు ఎర్రుపాలెం మండల నారాయణపురం గ్రామ వ్యవసాయక్షేత్రంలో నిర్మించిన సెరికల్చర్ యూనిట్‌ను గురువారం సందర్శించారు. సైన్స్ పాఠంలో పేర్కొనబడిన సెరికల్చర్ పాఠాన్ని ఇంకా బాగా అర్థం చేసుకోవడానికి వీలుగా ఉపాధ్యాయులు క్షేత్రసందర్శనకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పట్టపురుగుల ఫామ్‌పై యజమాని విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాటయ్య, టి.వెంకటేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.



# బాధ్యతలు చేపట్టిన వెంటనే కార్మికుల జీతాలపై చైర్‌పర్సన్ చంద్రకళ ఫోకస్



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాల్ చైర్‌పర్సన్ కాపా చంద్రకళ పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే మున్సిపాల్ కార్మికుల జీతాలపై తొలి సారి చర్చించి సమస్యలను పరిష్కరించనున్నారు. పారిశుద్ధ్య కార్మికుల పట్ల డాక్టర్ కాపా చంద్రకళ పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే మున్సిపాల్ కార్మికుల జీతాలపై తొలిసారి చర్చించి సమస్యను పరిష్కరించనున్నారు. పారిశుద్ధ్య కార్మికుల పట్ల డాక్టర్ కాపా చంద్రకళ ఉన్న అవగాహన నేపద్యంలో ఆమె ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. బాధ్యతలు చేపట్టిన వెంటనే పెండింగ్‌లో ఉన్న జీతాలను సగం వెంటనే మంజూరు చేసే విధంగా ఆమె నిర్ణయం తీసుకుంటున్నారు. అనంతరం వైస్ చైర్మన్ సంతోష్‌తో కలిసి మున్సిపాల్ కార్యాలయంలో కలిసి మున్సిపాల్ కార్యాలయంలో అధికారులతో సమావేశం కానున్నారు. పూర్తిగా అభివృద్ధి వైపు ప్రతి అడుగు వేనున్నారు. అవీనతి లేని పాలనను మున్సిపాలిటీలో అందించేందుకు ఒక ధృడ సంకల్పంతో ప్రత్యేక ప్రణాళికను సైతం ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తుంది. తొలిసారి ప్రజా సమస్యల పరిష్కారంలో ఆమె ఓ నూతన అధ్యాయాన్ని ప్రారంభించనున్నారు.

# గోవిందాపురంలో వేసవికాలంలో చల్లని నేచురల్ ఏసి ఏర్పాటు



**ప్రజాపక్షం/ బోనకల్ :** మండల పరిధిలోని గోవిందాపురం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని వినూత్న ఆలోచనతో నేచురల్ ఏసిలా పనిచేసే సెట్‌ను ఏర్పాటు చేశారు. ఇంటి ఆవరణంలో చెట్లను, పచ్చని వృక్షాలను ఉపయోగించి చల్లని నీడ కల్పించేలా ప్రత్యేకంగా ఈ ఏర్పాటును చేశారు. మొక్కలను పైభాగంలో ఘనంగా పెంచి కింద భాగంలో కట్టె మంచం (చర్పాయి) ఏర్పాటు చేశారు. చెట్ల నీడ, సహజ గాలి ప్రవాహం కారణంగా ఆ ప్రదేశం సహజంగా చల్లగా మారుతోంది. ఖర్చు తక్కువగా విద్యుత్ అవసరం లేకుండా ఉండే ఈ సెట్ గ్రామస్తుల ప్రశంసలు అందకుంటోంది. వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న సమయంలో ఇలాంటి సహజ పద్ధతులు ఆరోగ్యానికి మంచివని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. పర్యావరణ హితంగా, సృజనాత్మకంగా చేసిన ఈ ప్రయత్నం ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తోంది. గ్రామంలో సహజ వాతావరణాన్ని కాపాడుతూ తక్కువ ఖర్చుతో చల్లని వాతావరణం సృష్టించిన ఈ వ్యక్తి ప్రయత్నం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

# మహిళా అభివృద్ధికి సహకరించండి : చైర్మన్



**ప్రజాపక్షం/కల్లూరు:** మహిళా అభివృద్ధికి సహకరించాలని మున్సిపాలిటీ నూతన చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, పట్టణ కమిషనర్ రామ దుర్గారెడ్డి, మెప్మా టిఎంసి నరేష్ లను మున్సిపాలిటీ రిసోర్స్ పర్సన్లు గురువారం కోరారు. పట్టణ పరిధిలోని 17 సమాఖ్యలలో ఉన్న రిసోర్స్ పర్సన్ లు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని రిసోర్స్ పర్సన్ లకు గత ఏడు నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉన్నాయని అట్టి సమస్యను పరిష్కరిస్తానని త్వరలో జీవనోపాదుల కొరకు రుణ సౌకర్యం పట్టణంలోని అర్హత కలిగిన మహిళల కొరకు స్త్రీ నిధి బ్యాంకు లింకేజీ చిరు వ్యాపారులు కు రుణాలు అందించేందుకు అధికారులతో మాట్లాడి వారి ఆర్థిక అభివృద్ధికి శాఖ పరంగా తోడ్పాటు అందిస్తానని అన్నారు. పట్టణంలో ఎలాంటి విభేదాలు లేకుండా సమన్వయంగా మహిళల అభివృద్ధికి కృషి చేయాలని రిసోర్స్ పర్సన్లను కోరారు. ఎలాంటి సమస్యలు ఉన్నా సరే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు ,మండల నాయకులు దామాల దయాకర్ రావు ,రిసోర్స్ జొన్నలగడ్డ కుమారి, అనూష, శివనాగలక్ష్మి , పద్మ ,లక్ష్మి , సాహెదా బేగం, మంగమ్మ, కృష్ణకుమారి, పుష్ప ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/పెనుబల్లి:** పెనుబల్లి గ్రామంలో కొత్తగూడెం వైపు వెళ్లే జాతీయ రహదారి వై జంక్షన్ సమీపంలో ఎర్రగుంట వైపు వెళుతున్న ద్విచక్ర వాహనం అదుపు తప్పి డ్రైనేజీ ని ఢీ కొట్టడంతో వాహనదారుడు తీవ్ర గాయాలతో యువకుడు మృత్యువాత చెందాడు. మృతుడు ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ఎండపల్లికి చెందిన బర్రె వంశీ (24) గా గుర్తించారు. సత్తుపల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ గా విధులను నిర్వహిస్తున్న మృతుడికి భార్య సంవత్సర కుమార్తె ఉన్నారు. ఇటీవల తోటి డ్రైవర్ మిత్రుడు దశదినకర్మకు హాజరై ఎర్రగుంటలోని తన అత్తవారింటికి బైక్ పై వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుందని తన స్నేహితులు తెలియజేశారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గురైన వంశీకి సిపిఆర్ చేసి ప్రాథమిక చికిత్స అందించారు. వెంటనే అదే 108 వాహనంలో పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు.

# వ్యవసాయ యాంత్రీకరణలు అందించని ప్రభుత్వం

**-రైతుల ఎదురుచూపు**
**-పట్టించుకోని అధికారులు**



**ప్రజాపక్షం/కూసుమంచి:** వ్యవసాయ యాంత్రీకరణ కొరకు దరఖాస్తు సమర్పించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రకటనతో 2025 అక్టోబర్ నెలలో మండల వ్యాప్తంగా రైతులు, మహిళా రైతులు, ఇంకా షెడ్యూలు కులాలు షెడ్యూలు తెగలకు చెందిన రైతులు దరఖాస్తులు సమర్పించారు. కూసుమంచి మండలంలోని వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద కూసుమంచి మండలానికి గాను మాన్యువల్ స్ప్రేయర్లు, బ్యాటరీ స్ప్రేయర్స్, పవర్ స్ప్రేయర్స్, పవర్ టిల్లర్ మరియు బ్రష్ కట్టర్‌లకు సబ్సిడీపై ఆసక్తి గల రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించారు. చిన్న, సన్నకారు, ఎస్సీ, ఎస్టీ, మహిళ రైతులకు 50 శాతం సబ్సిడీ, పెద్ద రైతులకు 40శాతం రాయితీ(సబ్సిడీ)మీద 2025 నవంబర్‌లో డాడీలు తీసి అనేక మంది రైతులు వ్యవసాయ అధికారులకు అందించారు. ఎండాకాలం వ్యవసాయ పనుల సీజన్ సగం పూర్తికా వస్తున్నప్పటికీ రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు అందించలేదని ప్రభుత్వం పట్ల రైతులు విముఖత వ్యక్తం చేస్తున్నారు.

**ఏడిఏ కార్యాలయంలో యాంత్రీకరణ పరికరాలు...**

కూసుమంచి డివిజన్ వ్యవసాయ శాఖ(ఏడిఏ)కార్యాలయంలో రైతులు డీడీలు తీసిన వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను గత నెల రోజుల క్రితం వివిధ డీలర్ల వద్ద నుండి కొనుగోలు చేసి అధికారులు తమ కార్యాలయంలో ఉత్సాహ విగ్రహాలుగా ఉంచారు. తప్ప రైతులకు అందించలేదని ప్రతి రోజు ఏదో ఒక గ్రామం నుండి వచ్చిన రైతులు అధికారులను అడుగుతున్నట్లు రైతులు చెబుతున్నారు. అయినా ఇప్పటి వరకు అధికారులు స్పందన ఏమి లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వం యాంత్రీకరణ పరికరాలను రైతులకి అందించాలని కోరుతున్నారు.

**కూసుమంచి ఏడీఏ వివరణ...**

కూసుమంచి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్‌ను ఈ విషయంపై ప్రజాపక్షం వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ త్వరలో రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు అందిస్తామన్నారు.

# దివ్యాంగ చిన్నారుల విజయాలు స్ఫూర్తిదాయకం

**- కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**ప్రజాపక్షం/కొత్తగూడెం :** దివ్యాంగ చిన్నారుల విజయాలు సమాజంలోని ప్రతీ ఒక్కరికీ స్పూర్తి దాయకమని జిల్లా కలెక్టర జితేష్ వి పాటిల్ అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించి దివ్యాంగ పిల్లల రాష్ట్రస్థాయి క్రీడల్లో జిల్లాకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. వివిధ విభాగాల్లో మొత్తం 16 మంది విద్యార్థులు పాల్గొనగా 11 మంది ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకుని జిల్లా గౌరవాన్ని నిలబెట్టారు. ఈ సందర్భంగావారికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శరీరక పరిమితులను అధిగిమిస్తూ ధైర్యంగా పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలవడం గర్వంగా ఉందన్నారు. దివ్యాగ చిన్నారుల విజయాలు సానుకూల దృక్పదాన్ని పెంపొందిస్తాయని చెప్పారు. విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రధానం చేయడంతో పాటు ప్రశంసా పత్రాలను సైతం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి బి నాగలక్ష్మి, సెక్టోరియల్ అధికారులు ఎస్ కే సైదులు, ఎస్ సతీష్ కుమార్, సమ్మిళిత శిక్షకుల సిద్దయ్య, శ్రీరామ్, రామారావు, పద్మావతి, శుభాకర్, నాగలక్ష్మి, జానకి, నాగశ్రీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అత్యాచార చట్టాలపై స్పష్టమైన ఆవగాహన కల్పించాలి

**- ఎస్‌పి రోహిత్ రాజ్**

**ప్రజాపక్షం/కొత్తగూడెం :** పాఠశాల, కళాశాల స్థాయి విదార్థులకు ఫోక్స్ అత్యాచార చట్టంపై అవగాహన కల్పించాలని ఎస్‌పి రోహిత్ రాజ్ సూచించారు. ఎస్‌పి కార్యాలయంలో నిర్వహించి భరోసా కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. ఫోక్సో కేసుల ధర్యాప్తులో శాఖల మధ్య సమన్వయం చేయడం బాధితులకు సమగ్ర సహాయం అందించడం వైద్య పరీక్షలను వేగవంతం చేయడం వంటి అంశాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ప్రేమ పేరుతో ఇంటి నుండి వెళ్లిపోతున్న ఘటనలు రోజురోజుకీ పెరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో విద్యార్థులకు చట్టాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని, ముఖ్యంగా బాలుర కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిట్ లీగల్ సెల్ అథారిటి కార్యదర్శి బి రాజేందర్, డిఎస్‌పి మల్లయ్య స్వామి, కొత్తగూడెం డిఎస్‌పి ఆదినారాయణ, ఆర్ ఎంఓ డా చైతన్య, డిప్యూటీ డిఎంహెచ్ఓ ప్రసాద్, డిస్ట్రిక్ట్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అధికారి స్వర్ణలత, డిఇఓ నాగలక్ష్మి, ఐటి సెల్ ఇన్స్‌పెక్టర్ రాము, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, చైల్డ్ లైన్, సఖీ, స్వధార్ సెంటర్లు, ఉమెన్ హబ్ ప్రతినిధులు, భరోసా సెంటర్ బృందం, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# ప్రతి రైతు గుర్తింపు కార్డు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

**కూసుమంచి డివిజన్ వ్యవసాయ సంచాలకులు సతీష్**



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** తిరుమలాయపాలెం మండలంలోని రైతులంతా రైతు గుర్తింపు కార్డు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కూసుమంచి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్ అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న రైతు గుర్తింపు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ఆయన మండల వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారామరెడ్డి తో కలిసి పరిశీలించారు. దమ్మాయిగూడెం, ఏలువారిగూడెం, బీరోలు, రాజారం, బచ్చోడు, గ్రామంలో జరుగుతున్న రైతు గుర్తింపు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించి ఈ సందర్భంగా వ్యవసాయ సంచాలకులు సతీష్ మాట్లాడుతూ ప్రతి రైతు గుర్తింపు కార్డు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేయించుకోవాలని తద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పెట్టుబడి సహాయం సబ్సిడీపై వ్యవ సాయ యాంత్రీకరణ పరికరాలు ఎరువులు విత్తనాలు అన్ని రైతు గుర్తింపు కార్డు పొందిన వారికే అందించబడతాయని సూచించారు. అనంతరం తిరుమలాయపాలెం, బీరోలు, రాజారం, గ్రామాల్లో యూరియా పంపిణీ పరిశీలించారు. వేసవిలో రైతులు సాగు చేస్తున్న మొక్కజొన్న పంటను పరిశీలించి అధిక దిగుబడి సాధించడానికి మెలుకువలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారామరెడ్డి, ఏ ఈ ఓ లు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ జాగిలాలను అభినందించిన ఎస్‌పి



**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** జిల్లాకు కేటాయించిన రెండు పోలీస్ జాగిరాలను ఎస్‌పి రోహిత్ రాజ్ అభినందించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ రెండు నెలల పాటు ఐఐటిఏ మొయినాబాద్‌లో ట్రైనింగ్ పూరి చేసుకుని జాగిలాలు సైనీ, లైకాలు జిల్లాకు చేరుకున్నాయని చెప్పారు. పేలుడు పదార్థాలను గుర్తించడంలో ఈ జాగిలాలు ప్రత్యేక శిక్షణ పొందాయని చెప్పారు. జాగిలాల సంరక్షణ, వసతి ఏర్పాట్లపై అధికారులను తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్‌పి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, అడ్మిన్ ఆర్‌ఐ లాల్ బాబు, ఎంటిఓ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వంతెన పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు మండలంలోని రామానుజవరం నుండి కొత్త మల్లేపల్లి గ్రామానికి వెళ్లే మార్గమధ్యంలో ఈతరువాయి వాగు పై సుమారు రూ.2 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న వంతెన పనులను పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వంతెన నిర్మాణ పురోగతిని అధికారులతో సమీక్షించిన శాసనసభ్యులు, పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నిర్మాణంలో ఎటువంటి లోపాలు లేకుండా, వంతెన బలంగా మరియు దీర్ఘకాలం నిలిచేలా ఉండాలని సూచించారు.వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందుగానే పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల మధ్య రాకపోకలకు ఈ వంతెన ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, నిర్ణీత గడువులో పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అధికారులు పనులను వేగవంతం చేసి గడువులోపు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

## కార్మికుని అస్వస్థతకు మైన్ మేనేజ్మెంట్‌దే బాధ్యత



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు కేపియూజి మైన్‌లో పనిచేస్తున్న దుర్గా ప్రసాద్ జనరల్ అసిస్టెంట్ డ్యూటీ లో పని చేస్తుకళ్ళు తిరిగి పడి పోవడం తో మణుగూరు ఏరియా హాస్పిటల్ కు తరలించినారు. ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్ వెంటనే హాస్పిటల్ కు వెళ్లి బాధితున్ని పరామర్శించి కారణం తెలుసుకున్నారు. దుర్గాప్రసాద్ హార్ట్ పేసెంట్ అని అతనికి రెండు స్టంట్ లు కూడా వేశారని. అతనకి లైట్ జాబ్ ఇవ్వాలని కంపెనీ మెడికల్ అధికారులు లెటర్ లో పేర్కొన్నారని అన్నారు. కానీ దుర్గా ప్రసాద్ కు లైట్ జాబ్ ఇవ్వకుండా ఎండలో షేల్ పీక్కింగ్ బండల వద్ద పనికి నియమించడం వలన ఎండవేడికి కళ్ళు తిరిగి పడిపోవడం జరిగిందని తెలియజేశారు. ఈ పరిస్థితికి కారణం మైన్ మేనేజ్మెంట్ దే అని లైట్ జాబ్ కేటాయించాల్సిన కార్మికుడికి ఎండలో షెల్ పికింగ్ వద్ద బండలు తీయడానికి నియమించడం వలన ఈ ప్రమాదం జరిగిందని. దీనికి పూర్తి బాధ్యత మైన్ మేనేజ్మెంట్ వహించాలని అన్నారు. గుర్తింపు కార్మిక సంఘం గా దుర్గాప్రసాద్ కి లైట్ జాబ్ కేటాయించాల్సిందిగా కోరినప్పటికీ పట్టించుకోలేదని కార్మికుల సంక్షేమం కొరకు పనిచేస్తున్నాం అంటున్నారు కానీ మాటల్లో తప్ప చేతల్లో లేదని అన్నారు. మైన్ లోప ల సేఫ్టీ, పని ప్రదేశాలలో పరిస్థితులు బాగా లేవని, వెంటిలేషన్ లేక కార్మికులు ఇబ్బందులకు గురి అవుతున్నారని ఈ విషయాన్ని మేనేజ్మెంట్ వద్ద ప్రస్తావించిన పట్టించుకోవడంలేదని అన్నారు. కార్మికులకు ప్రమాదం జరిగితే పూర్తి బాధ్యత మేనేజ్మెంట్ వహించాలని అన్నారు.

## ఘనంగా జాతీయ సదస్సు



**ప్రజాపక్షం/పాల్వంచ :** మండల పరిధి లక్ష్మీదేవిపల్లిలోని పాల్వంచ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ సాంకేతిక రంగాల కోసం అన్వయ గణితం, గణాత్మక పద్ధతులలో తాజా ధోరణులు అంశంపై రెండు రోజుల పాటు జారిగే జాతీయ స్థాయి సదస్సు గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ సంధర్భంగా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి వరంగల్ గణిత శాస్త్ర ప్రొఫెసర్ జేవి. రమణ మూర్తి మాట్లాడుతూ ఆధునిత సాంకేతిక రంగాలలో అన్వయ గణితం, గుణాత్మక విధానాల ప్రాముఖ్యతపై వివరించారు. అద్యాపకులు, విద్యార్థులు మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకోవాలన్నారు. పలు కళాశాలల నుండి హాజరైన అద్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు సుమారు 60 పరిశోధనా పత్రాలను సదస్సుకు సమర్పించారు. సదస్సుకు కళాశాల ప్రిన్సిపాల్ పోలారపు పద్మ అధ్యక్షత వహించారు. ఉద్యోగ విరమణ చేసిన ఆర్థిక శాస్త్ర ప్రొఫెసర్, ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎ. వెంకటేశ్వర్లు, వి. నరసింహ కుమార్, రామచంద్రా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అనూరాధ, పాల్వంచ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల బి. ఝాన్సీరాణి, గిరిజన గురుకుల కళాశాల పి. అనూరాధ పాల్గొని పరిశోధనా పత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్‌లు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మాల్ అదనపు స్టోర్ రూమ్‌కు భూమిపూజ

**ప్రజాపక్షం/భద్రాచలం :** గిరిజన మాల్ అదనపు స్టోర్ రూమ్ రూ.15 లక్షల నిధుల పనులకు ఎంఎల్‌ఏ డా.తెల్లం వెంకట్రావు గురువారం ఐడిడిఏ పిఓ బి రాహుల్‌తో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలు ఆచార వ్యవహారాలు అందరికీ తెలిసేలా పిఓ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం అభినందనీయం అన్నారు. అనంతరం పిఓ రాహుల్ మాట్లాడుతూ కల్తీ లేని సరుకులు జాతీయ స్థాయి విక్రయాలు చేసేందుకు గిరిజన బజార్‌లను రూపుదిద్దుతున్నట్లు చెప్పారు. త్వరలో అన్ని హంగులతో గిరిజన మాల్‌లు ప్రారంభిస్తామని, అన్ని వస్తులు ఇక్కడే లభించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ విభాగపు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిఎంశ్రీ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దండి




**-కేంద్ర బయో టెక్నాలజీ సహాయ కార్యదర్శి ఏక్తా విష్ణోయ్**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** పిల్లలు ఎటువంటి పాఠశాలల్లో చదివితే బాగుండు అనుకుంటామో ఆ స్థాయిలో పిఎంశ్రీ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని కేంద్ర బయో టెక్నాలజీ శాఖ సహాయ కార్యదర్శి ఏక్తా విష్ణోయ్ తెలిపారు. కలెక్టర్ సమావేశ మందిరంలో గురువారం కేంద్ర బయో టెక్నాలజీ శాఖ సహాయ కార్యదర్శి విష్ణోయ్ ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీజతో కలిసి విద్యాశాఖాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా విష్ణోయ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలనే ఉద్దేశంతో పిఎంశ్రీ పాఠశాలల పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. పిల్లలు, తల్లిదండ్రులు గర్వపడేవిధంగా పిఎంశ్రీ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థుల్లో పఠనాశక్తిని పెంచేవిధంగా జిల్లాలో చేపట్టిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అద్భుతంగా ఉందని ఎఫ్ఆర్ఎస్ అమలులో కూడా మంచి తీరు కనబర్చారని విష్ణోయ్ జిల్లా అధికారులను అభినందించారు. జిల్లాలో ఎంపిక చేసిన పిఎంశ్రీ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య రెండింటిలో తగ్గిందని ఈ సంఖ్య పెంచేవిధంగా కృషి జరగాలన్నారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి జరగాలన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 28 పిఎంశ్రీ పాఠశాలలను మెరుగ్గా తీర్చిదిద్దాలని ఈ పాఠశాలల అభివృద్ధి, నిర్వహణ పట్ల నిరంతర పర్యవేక్షణ ఉండాలని విష్ణోయ్ సూచించారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పిఎంశ్రీ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన, వసతుల కల్పనతో పాటు మెరుగైన ఫలితాల కోసం పటిష్ట కార్యచరణ అమలు చేస్తున్నామన్నారు. రూ.1.15 కోట్లలో ఇప్పటి వరకు ఏడు లక్షలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. పిఎంశ్రీ పాఠశాలలకు కేటాయించిన పూర్తి బడ్జెట్‌ను సకాలంలో వినియోగించాలని విద్యాశాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు. బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల సంఖ్య పెరిగిందని ఆయన తెలిపారు. పిఎంశ్రీ పాఠశాలల్లో స్కౌట్, గైడ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఆర్‌జెడి సత్యనారాయణరెడ్డి, డిఈవో చైతన్యజైని, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, సిఎంవో ప్రవీణ్, ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలి

**ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో**
**ఏరియా డిజిఎం సివిల్ గరిమెళ్ళ శివ ప్రసాద్‌కి వినతి**




**ప్రజాపక్షం/మణుగూరు:** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని, ఈఎస్ఐ వైద్య సౌకర్యం అమలు చేయాలనీ, సీఎం పిఎఫ్ వివరాలు అందజేయాలని కోరుతూ ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఏరియా డిజిఎం సివిల్ గరిమెళ్ళ శివ ప్రసాద్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు ఈఎస్ఐ వైద్య సౌకర్యం అమలు కొరకు మణుగూరులో కూడా సంబంధిత కార్యాచరణ రూపొందించారనీ కానీ ఇప్పటివరకు పథకం అమలు కాలేదన్నారు. దీంతో కాంటాక్ట్ కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులు వైద్య సౌకర్యం కొరకు ప్రైవేటు ఆసుపత్రులలో వైద్యం కొరకు స్తోమతను మించి ప్రైవేటు వైద్యశాలలో ఖర్చు పెట్టాల్సి వస్తోందన్నారు. దయచేసి వీలైనంత త్వరగా మణుగూరు ఏరియా అన్ని విభాగాల కాంటాక్ట్ కార్మికులకు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు ఈఎస్ఐ వైద్య సౌకర్యం అమలయ్యేలా చూడాలని కోరారు. ఈ సంవత్సరం మార్చి నెలాఖరు వరకు పిఎఫ్ లెక్కల పాస్ జమ వివరాలతో కూడిన బుక్కులు సత్వరమే అందజేయాలనీ అదేవిధంగా అన్ని విభాగల కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతినెల ఏడవ తేదీ కల్లా వేతనాలు చెల్లించాలనీ చెల్లించని కాంట్రాక్టర్ల పై చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగిలాల్, కాంట్రాక్ట్ కార్మికులు కే వెంకట నారాయణ, కే వీర్రాజు, ఏం భావ్ సింగ్, కే గురుమూర్తి, వెంకటనారాయణ కే నాగేశ్వరరావు,ఎం సాంబ, గుర్రాల శ్రీనివాసరావు, కే శ్రీనివాసరావు, ఎన్ రాజేష్, జి వెంకటేశ్వర్లు, దుర్గాప్రసాద్, సాయి, ఎస్.కె రజబ్ అలీ, టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ అధికారులు, నకిలీ రిపోర్టర్లు పర్యటిస్తున్నారు జాగ్రత్త..!

**-అప్రమత్తంగా ఉంటే నకిలీలకు అడ్డుకట్ట వేయవచ్చు**
**-అనుమానం వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి**
**-నకిలీలను ప్రోత్సహిస్తుంది ఎవరు?**




**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలంలో ఇప్పుడు నకిలీల బెడద ప్రజలను వెంటాడుతుంది. రోజుకో రూపంలో నకిలీ అధికారులు నకిలీ రిపోర్టర్లు హల్‌చల్ చేస్తున్నారు. రకరకాల పేర్లతో ఐడి కార్డులను ఏర్పాటు చేసుకొని దందాలు కొనసాగిస్తున్నారు. ఇలా మండలంలో ఎన్నో సంఘటనలు జరుగుతున్నాయి. నకిలీ రిపోర్టర్ల బెడద కూడా విపరీతంగా మండల ప్రజలను వెంటాడుతుంది. కొంతమంది రకరకాల వ్యక్తులను తీసుకొచ్చి మీడియా పేరుతో మండలంలో తిప్పుతున్నారు అనే ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. అసలు మీడియా ప్రతినిధులను కూడా ప్రజలు అనుమానించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొంతమంది వారి స్వార్థం కోసం చేస్తున్న తప్పిదాలు నకిలీలకు వరంగా మారుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. రకరకాల సంస్థల పేరుతో ఐడి కార్డులను ఏర్పాటు చేసుకొని ఐడి కార్డులను తీసుకొని రిపోర్టర్ అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. కొంతమంది వివిధ ప్రభుత్వ శాఖల అధికారుమని చెబుతూ మండలంలో పర్యటిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. ఎవరు అసలు, ఎవరు నకిలీ అనేది కూడా ఇప్పుడు అర్థం కాని పరిస్థితి. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నారు. ముఖ్యంగా మీడియా పేరుతో నకిలీల దందా కొనసాగుతుందని చెప్పవచ్చును. సంస్థల ఐడి కార్డులు సృష్టించుకునేది వారే, బెదిరింపులకు పాల్పడేది వారే, నకిలీల విషయంలో ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. వచ్చిన వారు అసలా నకిలీ అనేది తెలుసుకోవాలి. ఈ క్రమంలో అనుమానం వచ్చిన వెంటనే స్థానిక గ్రామస్థులు గాని, పోలీసులు గాని సమాచారం అందించాలి, గ్రామస్థులు అందుబాటులో ఉంటే నకిలీ అని తెలిసిన వెంటనే వారిని బంధించి పోలీసులకు సమాచారం ఇవ్వాలి, ఇది ఇప్పుడు ప్రజలకు చాలా అవసరమైన విషయం, కొంతమంది కారుల్లో తిరుగుతూ మీడియా పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారనే ఆరోపనలు లేకపోలేదు. మరికొంతమంది సర్వేల పేరుతో ప్రజలకు మోసం చేసేందుకు పర్యటిస్తున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే మండలంలో నకిలీల వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పలువురు చెప్పుకోవడానికి భయపడుతున్నారు. మరికొందరు బెదిరింపులకు సైతం పాల్పడుతున్నారు. మరి కొంతమంది మీరు మేము చెప్పింది చేయకపోతే అడిగింది ఇవ్వకపోతే వీడియోలను సోషల్ మీడియాలో పెడతామని బెదిరిస్తున్నట్లు సమాచారం. అర్ధరాత్రి రోడ్లపై నకిలీల బెడద ఎక్కువైందని చెప్పవచ్చును. కార్లకు ప్రెస్ పోలీస్ స్టిక్కర్ వేసుకొని పర్యటించడం జరుగుతున్న తతంగం. ఇప్పటికైనా ప్రజలు మేల్కొని నకిలీల పట్ల జాగ్రత్తగా ఉండి అనుమానం వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.




# ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎస్సీ స్టడీ సర్కిల్‌లో ఐదు నెలల పాటు ఉచిత శిక్షణకు నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవచ్చునని డైరెక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు నేడొక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22లోపు డిగ్రీ అర్హత కలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. మార్చి ఒకటిన ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కళాశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని పూర్తి వివరాలకు సెల్ : 9866726277 సంప్రదించాలని వెంకటేశ్వర్లు తెలిపారు.

# ప్రమాదాల నివారణకు పటిష్ట కార్యచరణ



**ప్రజాపక్షం/కొత్తగూడెం :** ప్రమాదాల నివారణకు, మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం ఐడిఓసిలో సంబంధిత అధికారులతో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల్లో ఇప్పటి వరకు 24ప్రమాదాలు జరిగాయని, వాటి కారణాలను విశ్లేషిస్తూ చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న మొక్కలను తొలగించి రోడ్డు పూర్తిగా కనిపించేలా చూడాలని, ప్రధాన రహదారిపై గుంతలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్‌సిసి విద్యార్థులతో నెలకు రెండు సార్లు రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీలు నిర్వహించాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ట మైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిక శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిరంత శ్రామికుడికి 29వ వార్డులో సన్మానం



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డు సిపిఐ కౌన్సిలర్ దండి రంగారావును అయోధ్య నగర్ కాలనీవాసులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చాలను అందజేసి, శాలువలతో సత్కరించారు. కాలనీ ప్రజలు చూపిన అభిమానంపై కౌన్సిలర్ దండి రంగారావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మీ ప్రతి కష్టసుఖాల్లో, ప్రాంత అభివృద్ధిలో నిరంతర సైనికుడిలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనపై చూపిన అభిమానానికి ధన్యుడిని అంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఏసీపీని కలిసిన చెర్‌పర్సన్, వైస్ చైర్మన్



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మంరూరల్ మండలం ఏసీపీ తిరుపతిరెడ్డిని ఏదులాపురంమున్సిపాలిటీ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత,వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే పలువార్డుల కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు కలిసి స్వీట్స్ ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ...ప్రజలకు అవినీతి రహిత, మెరుగైన పాలలను అందించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో 29, 25వ వార్డుల కౌన్సిలర్లు వెంపటి ఉమా, కడవ నవీన్, కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి, తోట చిన్న వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు




**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల పరిధిలోని లక్ష్మీ పురం గ్రామం మామునూరు క్లస్టర్ నందు గురువారం ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ఎడిఎ స్వర్ణ విజయచంద్ర పాల్గొని మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వలన భూమి జీవశక్తి పెరుగుతుందని, నీటి నిలువలు, మట్టి నాణ్యత మెరుగుపడుతుందని, ఆరోగ్యవంతమైన ఆహారం లభిస్తుందని, పంటకు మంచి గిరాకీ ఉంటుందని తెలిపారు. సేంద్రీయ వ్యవసాయానికి జీవ ఎరువులు, వర్మీ కంపోస్ట్, గోమూత్రం, పుల్లటి మజ్జిగ, బ్రహ్మాస్త్రం, ద్రవ జీవామృతం, దశపర్ధిక అస్త్రం, నీమస్త్రం, అగ్ని అస్త్రం ఆధారిత శ్రీఘ్రకరకాలు వాడాలని చెప్పారు. ఈ కార్యక్రంలో మండల వ్యవసాయాధికారి బోయినపల్లి సాయి, శివ, కృషి వికాస్ కేంద్రం శాస్త్రవేత్త ఫణిశ్రీ, మండల కిసాన్‌సెల్ అధ్యక్షులు తలుపురెడ్డి నాగిరెడ్డి, ఎఇఓ గోపి, పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు భీమవరం విద్యార్థులు



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** ఈనెల 20వ తేదీ నుండి 23వరకు నల్గొండ జిల్లాలో జరిగే సిఎం కప్ రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీల్లో వివిఆర్ పాఠశాల భీమవరం విద్యార్థినిలు గుండు రాధిక, పమ్మి ఉస్మిత, తల్లపురెడ్డి సంజన పాల్గొంటారని హెచ్‌ఎం ఉపేందర్‌రెడ్డి తెలిపారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు ఆయనతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు అభినందనలు తెలిపారు

# పది విద్యార్థుల ఉత్తీర్ణతశాతం పెంచేందుకు చర్యలు

**ప్రజాపక్షం/భద్రాచలం :** గిరిజన పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం పరిగేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఐటిడిఏ పిఓ బి రాహుల్ అన్నారు. గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చదువుల్లో వెనుకబడిన వారిని గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించి పాస్ అయ్యే విధంగా తీర్చి దిద్దాలన్నారు. పిల్లల ఆరోగ్యాల పట్ల శ్రద్ధ తీసుకుని మంచి ఆహారాన్ని అందించాలని చెప్పారు. పరీక్షలంటే భయపడకుండా మోటివేషన్ తరగతులు నిర్వహించి ధైర్యం నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.